క్లుప్తంగా

వైభవంగా మహానందీశ్వరుడి కల్యాణోత్సవం


మహానందీశ్వరుడి దంపతులు

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ గంగ, శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు శనివారం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, అర్చకులు స్వామి,అమ్మవార్లకు విశేష అలంకారం చేశారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, అలంకార పూజ, మాంగల్యధారణ, అక్షతల సమర్పణ పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల భక్తులు స్వామి,అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు.

వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం అహర్నిశలు కృషి


సయ్యద్‌మీర్‌ను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, పార్టీ నాయకులు

ఆత్మకూరు: పట్టణంలో వైఎస్సార్‌సీపీ గెలుపునకు అహర్నిషలు కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ నూతన పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌మీర్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నూతన అధ్యక్షులు సయ్యద్‌మీర్, కో ఆప్షన్ సభ్యులు రషీద్, ఆ వార్డు కౌన్సిలర్ విజయచౌదరిలను అంగన్‌వాడీ వర్కర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు దుస్సాలువా, పూలమాలలో సన్మానించారు. వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో పదవులు అప్పగించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 7,8 సచివాలయ కన్వీనర్లు రమణ, చంద్రశేఖర్, నాగరాజు, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా కార్యదర్శి తిమోతీ, సుల్తాన్, బాలస్వామి, పాణ్యం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కేసులను పరిష్కరించుకోవాలి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

నందికొట్కూరు: కోర్టు పరిధిలోని రెవెన్యూ కేసులను పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని సూచించారు. శనివారం పట్టణంలోని కోర్టులో నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలాల రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 21వ తేదీన జరిగే స్పెషల్ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు, రెవెన్యూ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహసీల్దార్లు రాజశేఖర్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న బైరాపురం మహబూబ్‌బాషా

ఆత్మకూరు : మండల పరిధిలోని రైతులు సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా అన్నారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులు ఈ -క్రాప్ తో పాటు ఈకెవైసీ చేయించుకోవాలన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరులో శౌర్య జాగరణ యాత్ర


శౌర్య జాగరణ యాత్రను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శౌర్య జాగరణ యాత్రను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. యాత్ర ద్వారా సమాజానికి మంచిని బోధించేందుకు పాటుపడటం అభినందనీయమన్నారు. భక్తులు యాత్రలో పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీకాంత్, ఉపేంద్రారెడ్డి, విజ్జి, సత్యనారాయణ, గోవిందారెడ్డి పాల్గొన్నారు.







జలకనూరులో హెల్త్‌కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే, కోనేటమ్మపల్లిలో ఓపీ పంపిణీ చేస్తున్న ఎంపీపీ, కొక్కెరంచలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, మండ్లెంలో కంటిపరీక్షలు చేయించుకొంటున్న ఎంపీపీ సువర్ణమ్మ, నల్లకాల్వలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శివశంకరరెడ్డి

అందరూ బాగుండాలన్నదే సీఎం లక్ష్యం

- పేదలకు వరం సురక్ష శిబిరం
- సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్


వేంపెంటలో వృద్ధురాలికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పాములపాడు: రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. శనివారం మండలంలోని వేంపెంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచు మాణిక్యమ్మ అధ్యక్షతన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక వైద్యులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు సైతం ఉచితంగా ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పట్ల అమితమైన ప్రేమతో ఉన్నారని చెప్పారు. అనంతరం వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. నియోజక ప్రత్యేక అధికారి రఘురాం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కాంతారావునాయక్ శిబిరాన్ని సందర్శించారు. 558 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ గోపీకృష్ణ, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, కో ఆప్టెడ్‌ముర్తుజావలి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మిడుతూరు: పేదల సంపూర్ణ ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. శనివారం మండలంలోని జలకనూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషకాహార కిట్లను, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను, మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి చెరుకుచెర్ల రఘురాయ్యకు కంటి శస్త్రచికిత్స నిర్వహించారని తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరం గ్రామంలో రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ శారదబాయి, ఎంపీడీఓ జీఎస్ఎస్ రెడ్డి, తహసీల్దార్ ప్రకాశ్‌బాబు, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, సర్పంచులు ఎల్లయ్య, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైద్య శిబిరాన్ని ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ సందర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లోకేశ్వరరెడ్డి, ఎంపీటీసీ హరిసర్వోత్తమరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీమా పరిహారం అందజేత

మండలపరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కొట్టం చంద్రశేఖర్ నాయుడు అనే రైతు వ్యవసాయ పనులు చేస్తూ సెప్టెంబర్ 7 తేదిన ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయాడు. ప్రభుత్వం నుంచి వైఎస్సార్ బీమా కింద రూ.5లక్షలు మంజూరు కాగా మృతుని కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని అందజేశారు.

ప్రతి ఇంటికీ వైద్యసేవలు

మహానంది: ప్రతి ఇంటికీ వైద్యసిబ్బందిని పంపిస్తూ సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం పెద్దదేవలాపురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. కార్యక్రమంలో 610 మందికి వైద్యపరీక్షలు నిర్వహించామని ఎంపీడీఓ వాసుదేవగుప్త తెలిపారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమసింహనాయక్, నాయకులు కృష్ణారెడ్డి, బాబు, నాగేంద్రనాయక్, మాజీ ఎంపీటీసీ జంబులయ్యానాయక్, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు

పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు అందించడమే సీఎం జగన్ లక్ష్యమని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. మహానంది మండలం గోపవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జడ్పీ పాఠశాల వద్ద సురక్ష క్యాంపులో వైద్యులు డాక్టర్ శాంతిప్రియ, డాక్టర్ వెంకటరెడ్డిలు వైద్యసేవలు అందించారు. 562 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ శివనాగజ్యోతి తెలిపారు. సర్పంచ్ వంకెసుదర్శనం, నాయకులు గోపవరం సొసైటీ డైరెక్టర్ సబ్బసాని అశోక్‌రెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ హుసేన్‌రెడ్డి, పీఎస్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

నందికొట్కూరు రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, అడిషనల్ డీఎంహెచ్‌వో శారద, సర్పంచ్ దామోదరరెడ్డి, వైద్యులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

జూపాడుబంగ్లా: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంలాంటిందని ఎంపీడీఓ నూర్జహాన్, ఎంపీపీ సువర్ణమ్మ, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని మండ్లెం గ్రామసచివాలయం -1 పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ తిరుపతి, డాక్టర్ భారత్, డాక్టర్ గంగాధర్ ప్రజలకు పలురకాల పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేశారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, నియోజకవర్గ స్పెషల్ అధికారి శ్రీనివాసులు, సర్పంచ్ కృపమ్మ, తోకల విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.


వెలుగోడులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ లాలం రమేష్


పెద్దదేవలాపురంలో చిన్నారికి పోషణ కిట్లను అందిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి

వెలుగోడు: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు రక్షలాంటిదని ఎంపీపీ లాలం రమేష్ అన్నారు. వేల్పనూరు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఎంపీపీ, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దేశం తిరుపంరెడ్డిలు ప్రారంభించారు. ఎంపీటీసీలు బన్నూరు తోయ జనాభా రెడ్డి, పల్లె వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ సర్దార్ మియా, నాయకులు బన్నూరు అంకిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సురక్ష

ఆత్మకూరురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్య సంరక్షణలో పెద్ద సంస్కరణ అని ఆత్మకూరు జెడ్పీటీసీ జి.శివశంకరరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆత్మకూరు మండలం నల్లకాల్వ గ్రామంలో వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 600 ఓపి రావడంతో ఈ కార్యక్రమం విజయవంతమైనట్లుగా వైద్యులు ప్రకటించారు. కార్యక్రమంలో ఆత్మకూరు డివిజనల్ జగనన్న ఆరోగ్య సురక్ష పీఓ డాక్టర్ కాంతారావు నాయక్, వైద్యులు రాయుడు, పవన్ కుమార్, కవిత, సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ శాంతమ్మ, ఎంపీడీఓ మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల చెంతకు మెరుగైన వైద్యం

కొత్తపల్లి: ఆరోగ్య సురక్షతో ప్రజలచెంతకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందిస్తుందని జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ఆఫీసర్ రఘురాం, సర్పంచు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల నందు ఎంపీడీఓ మేరి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ఆఫీసర్ రఘురాం సందర్శించారు. శిబిరంలో 596 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, 10 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని, 29 మందిని వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయించుకునేందుకు రెఫర్ చేశామని డాక్టర్ విజయేంద్ర వర్మ అన్నారు కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ పెద్దన్న, వైద్యులు వినోద్‌కుమార్, జుబేదా, దీపానాగవేణి, టీబీ సూపర్‌వైజర్ రవికుమార్, ఉపసర్పంచు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆయాసం ఉందని చెప్పి మందులిచ్చారు


చాలా రోజుల నుంచి ఆయాసంతో బాధపడుతున్నా. ఈ రోజు ఇక్కడ డాక్టరు సారు వైద్య పరీక్షలు చేసి ఆయాసం ఉందని చెప్పి, మందులు ఇచ్చారు. మేము వేరే ఊళ్లకు ఈ వయస్సులో ఎక్కడికో పోయి చూపించుకోలేము. ఇక్కడే ఉచితంగా పరీక్షించి మందులు ఇవ్వడం మాలాంటోళ్లకు చాలా మంచిది.
– రత్నమ్మ, వేంపెంట

అన్ని పరీక్షలు ఫ్రీగా చేశారు


గ్రామంలోనే జగనన్న ఆరగ్యో సురక్ష కార్యక్రమం నిర్వహించి అన్ని రోగాలకు ఉచితంగా అన్ని పరీక్షలు చేయడం ఎంతో బాగుంది. గ్రామాలలోని పేదప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ పడుతుంది. నేను కంటిపరీక్షలు, దగ్గు, జ్వరము, నారాల సమస్యలకు ఉచితంగా పరీక్షలు చేయించుకొని మందులు కూడా తీసుకున్నాను.
– గోరెంట్ల వెంకటరవణమ్మ, నాగంపల్లి

బీపీ ఉందని చెప్పారు


నాకు సారొళ్లు పరీక్షలు చేసి బీపీ ఉందన్నారు. ఉప్పు, కారం తగ్గించి మందులు వేసుకోవాలన్నారు. నాకు 60ఏళ్ల పైబడి ఉంటాయి. ఒళ్లునొప్పులకు మాత్రలు ఇచ్చారు. ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించి పైసా ఖర్చులేకుండా పరీక్షలు చేశారు. – శేషమ్మ, మండ్లెం

పెద్దాసుపత్రి మాఊరికి నడిచి వచ్చినట్టుంది


జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కోసం మాఊరికి పెద్దాసుపత్రే నడిచి వచ్చినట్టు కనిపించింది. నాకు చాలా కాలంగా తలనొప్పి ఉంది. ఇక్కడ అన్ని పరీక్షలు చేశారు. మందులు ఇస్తున్నారు. కళ్ల అద్దాలకు రాశారు.
– శివన్న ,నల్లకాల్వ

గుండె పరీక్షలు చేశారు


నాకు గుండెకు ఈసీజీ చేశారు. ఇంతకు ముందు పక్షవాతం వచ్చింది. దానికి సంభంధించిన పరీక్షలు కూడా చేశారు. ఈ కార్యక్రమం సంతృప్తిగా అనిపించింది.
– నాగేశేషులు, నల్లకాల్వ

అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు


లాడ్జీల నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ మహేశ్వరరెడ్డి

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తుల నుంచి అధికంగా వసూలు చేసి ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల డీఎస్పీ సి.మహేశ్వరరెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాత్రి మహానంది పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ రవీంద్ర, ఎస్ఐ నాగేంద్రప్రసాద్‌లతో కలిసి లాడ్జీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చాలా లాడ్జీల్లో వ్యభిచారం, అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వాటిని ప్రోత్సహించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు అందరూ కలిసి చర్చించుకుని నిర్ణీత ధరలు అమలు చేయాలని, ప్రతి లాడ్జీ వద్ద భక్తులు, యాత్రికులకు కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రద్దీ పేరుతో దోచుకుంటే చర్యలు తప్పవన్నారు.

క్రీడా పోటీల ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఖోఖో జిల్లా చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి

పగిడ్యాల : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం ప్రారంభంకానున్న జిల్లా స్థాయి ఖోఖో జూనియర్ సెలక్షన్స్ పోటీల ఏర్పాట్లను జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి శనివారం పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్న క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. పోటీల నిర్వహణకు సిద్ధం చేసిన ఖోఖో కోర్టులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం మధు, వ్యాయామ ఉపాధ్యాయులు క్రిష్ణ, పితాంబరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

మహానంది: యువకుడిపై దాడి చేసిన ఘటనలో కోర్టు అనుమతితో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన షేక్ నూర్‌బాషా, అదే గ్రామానికి చెందిన మదన్‌కుమార్‌గౌడ్‌తో పాటు మరో ఇద్దరి మధ్య గతంలో మనస్పర్థల నేపథ్యంలో ఘర్షణ చోటు చేసుకుంది. లోక్ అదాలత్‌లో రాజీకి రమ్మని అడిగితే రాలేదన్న కారణంతో నూర్‌బాషాపై దాడి చేశారని, కోర్టు అనుమతితో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కుంటలో పడి మహిళ మృతి

మిడుతూరు : పొలం పనుల నిమిత్తం వెళ్లి ఓ మహిళ కుంటలో పడి మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. చింతలపల్లి గ్రామానికి చెందిన ఎల్ల లక్ష్మమ్మ(46) అనే మహిళ శనివారం సొంత పొలానికి వెళ్లి మధ్యాహ్న సమయంలో కూలీలతో సహా భోజనం చేసి కుంటలో నీళ్ల తాగేందుకు వెళ్లింది. ప్రమాదవశాత్తు జారి అందులో పడి మృతి చెందింది.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

పగిడ్యాల: ప్రశాంతమైన గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున హెచ్చరించారు. శనివారం ముచ్చుమర్రి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. గ్రామసభలో ఆయన మాట్లాడుతూ చట్టానికి లోబడి ప్రతిఒక్కరు నడుచుకోవాలన్నారు. చిన్నచిన్న తగాదాలతో కక్షలు పెంచుకోరాదని, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచంచారు.

ముమ్మరంగా సీసీరోడ్డు పనులు

పాములపాడు: మండలంలోని తుమ్మలూరు గ్రామ పంచాయతీ మజరా కృష్ణారావుపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శనివారం గ్రామంలో ముస్లిం మైనార్టీ కాలనీలో రోడ్డు పనులు జరిగాయి. సర్పంచు వరప్రసాద్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.5లక్షలతో సీసీ రహదారి పనులు చేపట్టామన్నారు.

గ్రామపంచాయతీలకు పేటీఎం మిషన్లు

పగిడ్యాల: మండలంలోని 8 గ్రామపంచాయతీలకు మంజూరైన పేటీఎం మిషన్లను శనివారం ఎంపీడీఓ వెంకటరమణ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామసచివాలయంలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలన్నారు. ఈఓపీఆర్డీ నాగేంద్రయ్య, కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, సమత, యశోదర, జావీద్ తదితరులు పాల్గొన్నారు.


పేటీఎం మిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ వెంకటరమణ

నేడు ఎమ్మెల్యే శిల్పా పర్యటన

ఆత్మకూరు: స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ మీర్, రాజమోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. కురుకుంద, కొట్టాలచెర్వు గ్రామాల్లో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, నల్లకాల్వలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఆర్డీఓను సస్పెండ్ చేయాలి

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్డీఓ దాస్‌ను సస్పెండ్ చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్డీఓ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా తనకు అనుకూలంగా ఉన్నవారితో భర్తీ చేశారని ఆరోపించారు. ఆర్డీఓ అవినీతికి పాల్పడుతున్నారని, ఉన్నతాధికారులు విచారణ చేయాలన్నారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

నేడు శౌర్య జాగరణ యాత్ర

ఆత్మకూరు : పట్టణంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీధర్‌గుప్త తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం విశ్వహిందూ పరిషత్ రథం వస్తుందని, అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి కొత్తబస్టాండ్ మీదుగా పాతబస్టాండ్, తోటగేరి, మీదుగా శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రహదారుల పరిశీలన

ఆత్మకూరు: పట్టణంలోని పలు కాలనీల్లో నిర్మిస్తున్న నూతన సీసీ రహదారులను మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యులు రషీద్, మున్సిపల్ ఏఈ నరేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా రహదారులను ఏర్పాటు చేశామని, వీధి దీపాలు, డ్రైనేజీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పట్టణ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో 10 వ వార్డు కౌన్సిలర్ షేక్షావలి, షంషూర్, పైల్మాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళకు అస్వస్థత

పగిడ్యాల : స్థానిక కస్తూరిబా పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న నాగేశేషమ్మ పాముకాటుకు గురై తీవ్ర అస్వస్థకు గురైంది. శుక్రవారం రాత్రి పిల్లలకు భోజనం పెట్టిన అనంతరం ఇంటికి బయలుదేరిన ఆమె పాఠశాల కాంపౌండ్ గేట్ వద్ద పాము కాటుకు గురైంది. సమాచారం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది నాగేశేషమ్మ కుటుంబీకులను పిలిపించి మెరుగైన వైద్యం కోసం నందికొట్కూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది.

భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు


మహానందిలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి

మహానంది: మహానందీశ్వరస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కృషి చేస్తున్నారని నియోజకవర్గ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సొంత నిధులు రూ.2కోట్లతో జరుగుతున్న సుందరీకరణ, దేవదాయశాఖ నిధులు రూ.80లక్షలతో చేపడుతున్న కోనేరుల మరమ్మతుల పనులను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మహిళా భక్తులు వస్త్రాలు మార్చుకునేందుకు అవసరమైన షెడ్డును సుమారు రూ.30లక్షల వరకు వెచ్చించి నిర్మించేందుకు ప్రొద్దుటూరుకు చెందిన సీవీ సుబ్బారావు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున పాల్గొన్నారు.

ఏడాదిలోగా పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలి


అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలిస్తున్న ఏపీ ఐఐసీ ఇండస్ట్రీయల్ సెక్రటరీ యువరాజ్

పగిడ్యాల : ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్ అభివృద్ధి కోసం చేపట్టిన నీటి సరఫరా పైప్‌లైన్ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని ఏపీ ఐఐసీ ఇంస్ట్రియల్ సెక్రటరీ యువరాజ్ కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. శనివారం ముచ్చుమర్రి పంప్‌హౌస్ వద్ద పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రూ.288 కోట్లతో ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు వరకు 54 కి.మీ మేర ప్రారంభించిన పనులను వేగవంతం చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు నాలుగు కి.మీ మేర అర్త్ వర్క్ పనులు, 1 కి.మీ మేర పైప్ లేయింగ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, డీఎం నాగభూషణం, డిప్యూటీ జోనల్ ఇంజనీర్ కృష్ణమోహన్, డిప్యూటీ జోనల్ మేనేజర్ మాధవీలత, జనరల్ మేనేజర్ మారుతీప్రసాద్ తదితరులు ఉన్నారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో న్యాయమూర్తి


న్యాయమూర్తి ఆదినారాయణను సన్మానిస్తున్న ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి

మహానంది: మహానందీశ్వరుడి సన్నిధిలో నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.ఆదినారాయణ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సాయంత్రం పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. వారు శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేపట్టారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో వారికి స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ ముడియం. చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

మహానంది: పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అటవీశాఖ డీఆర్ఓ హైమావతి అన్నారు. మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎఫ్ఎస్ఓ అన్వర్‌హుసేన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. బండిఆత్మకూరు మండల కేంద్రంలో ఎఫ్ఎఆర్ఓ నాసిర్‌జా ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు మానవహారం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు ప్రతాప్, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

బొమ్మలసత్రం: అనారోగ్యం కారణంగా నాగార్జున (40) మహానంది మండలం నందిపల్లె వద్ద శనివారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్ తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి నాగార్జున కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మనస్థాపానికి గురై శనివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి సోదరుడు మల్లికార్జున ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుల వివక్ష నిర్మూలనే లక్ష్యం

కొత్తపల్లి: కుల వ్యవస్థను నిర్మూలించి, సామాజిక న్యాయాన్ని సాధించడమే లక్ష్యమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు అన్నారు. శనివారం చిన్నగుమ్మిడాపురం గ్రామంలో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాలు నేటికీ కుల వివక్ష, అంటరానితనం, అత్యాచారాలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎం జ్ఞాన సూర్యుడు, చిన్న స్వాములు, ప్రభాకర్, అబ్రహం పాల్గొన్నారు.